# ఈ నెల్లోనే కొత్త తెల్లకార్డులు

- 7 లక్షల మందికి ప్రయోజనం
- ఆన్‌లైన్‌లో కార్డుల సవరణకు శ్రీకారం

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 7 లక్షల మందికి ఈ నెలలోనే కొత్తగా తెల్ల కార్డులు జారీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని పౌర సరఫరాల మంత్రి కృష్ణారావు చెప్పారు. ఆయా డివి జన్ కేంద్రాల్లో ఉన్న డీపీఎల్ కేంద్రాల ద్వారా వీటిని జారీ చేస్తామని ఆయన వెల్లడించారు. రేషన్‌కా ర్డుల్లోని పేర్లలో తప్పొప్పులు, చిరునామా మార్పులకు ఇక నుంచి ఈ-సేవా కేంద్రాలకుగానీ ఏపీ ఆన్‌లైన్ కేంద్రాలకుగానీ వెళ్లి దరఖాస్తు చేస్తే సరిపోతుంది. మీరు సూచించిన మార్పులతో కార్డును రూపొందించి మరో కార్డును ఇస్తారు. ఈ విధానాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించారు.

**కార్డుదారులు చేసుకోదగ్గ మార్పులు:** ★ రేషన్‌కా ర్డును పోగొట్టుకుంటే డూప్లికేట్ కార్డు పొందడానికి. ★ కార్డులో ఉన్న పేర్లలో సవరణ చేసుకోవడానికి. ★ పుట్టిన తేదీని మార్చుకోవడానికి. ★ ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు వచ్చిన వారు, ఉన్న ప్రాంతంలోనే మరో చోటకు చిరునామా మార్పిడి చేసుకోవడానికి.

దరఖాస్తుదారులు తమ కార్డులో మార్పుల కోసం ఈ-సేవా కమిషన్ చెల్లించాల్సి ఉంటుంది. దర ఖాస్తు ఆధారంగా సంబంధిత జిల్లా జాయింట్ కలె క్టర్‌కు ఆన్‌లైన్‌లోని ఈ వివరాలను పంపిస్తారు. ఆయన దీనిపై పరిశీలన చేసి అన్నీ సవ్యంగా ఉంటే తన ఈ-సంతకంతో కార్డును సంబంధిత ఈ-సేవా కేంద్రానికి పంపిస్తారు. ఇలా వచ్చిన కార్డును దర ఖాస్తు చేసుకున్న వారికి ఇస్తారు. దరఖాస్తు చేసిన నెల రోజుల్లో పరిశీలన తరువాత కొత్త కార్డును ఇస్తా మని మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరులకు తెలి పారు. ఇలా ఇచ్చినపుడు పాత కార్డును తీసేసుకుం టారని చెప్పారు. తెల్లకార్డు, గులాబీ కార్డుదారులు కూడా మార్పులు చేర్పులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయో గించుకోవాలని మంత్రి కోరారు.